జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

రాయికల్: బతుకమ్మ ఆడుతున్న వందలాది మంది మహిళలతో రద్దీగా రాయికల్ పట్టణం

పూల సింగిడి

జగిత్యాల, అక్టోబర్ 22: సద్దుల సంబురాలు ఆదివారం జిల్లాలో అంబరాన్నంటాయి. ఆడబిడ్డల ఆటపాటలతో ఊరూరూ పూలవనాల్లా మారాయి. ఉదయం నుంచే మహిళలు తీరొక్కపూలతో ఓర్పుగా, అందంగా బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం కొత్త బట్టలు ధరించి, గౌరమ్మకు పూజలు చేశారు. ఆ తర్వాత కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో హోరెత్తించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురితోపాటు పలుచోట్ల వందలాది మంది ఒక్కచోట చేరి ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటలు, కాలువలతోపాటు ఏర్పాటు చేసిన తెప్పల్లో నిమజ్జనం చేశారు. 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. 'కొత్తసిబ్బి.. పాత సిబ్బి' అంటూ సత్తులు పంచుకొని తిన్నారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడ, విద్యానగర్, మార్కండేయ నగర్, పిట్లిబజార్, పురాణిపేటలో నిర్వహించిన వేడుకలు అందరాన్నంటాయి.

కొడిమ్యాల మండల కేంద్రంలో..

ఘనంగా సద్దుల బతుకమ్మ

ధర్మపురి: పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోరుట్ల: పూల్‌వాగు వద్ద బతుకమ్మలతో మహిళలు

జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొడిమ్యాల మండల కేంద్రంలో..

జగిత్యాల జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోరుట్ల: పూల్‌వాగులో బతుకమ్మలు నిమజ్జనం చేస్తున్న మహిళలు